

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 314 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 11, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# హక్కుల సాధనను అణచివేస్తున్నారు

- బీసీల ఎదుగుదలకు ఎసరు పెడుతున్నారు.
- రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తున్న కోర్టు కేసులు.
- అసెంబ్లీ సాక్షిగా అమలుపరిచిన నిర్ణయాలను నిర్లక్ష్యం చేస్తున్నారు.
- ఏమీ పోరాటం చేయని ఈడబ్ల్యూఎస్ కోటా దర్జాగా శాసిస్తుంది.
- దివ్యాంగుల ఉసురు పోసుకుంటున్న ప్రభుత్వం.
- కోర్టు కేసులు కాలయాపన కోసమా అణిచివేత కోసమా.
- బీసీల నోటికాడి బుక్కను లాక్కుంటున్నదెవరు.
- బీసీలను వేధిస్తే ప్రభుత్వానికి వచ్చే లాభమేంటి..
- స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం దేనికోసం.
- మోసపోతున్న ప్రజలు మోసగిస్తున్న ప్రభుత్వాలు.
- రాష్ట్రం నలుమూలల రిజర్వేషన్ల హక్కులపై రాజ్యాంగబద్ధమైన పోరాటాలు సాగాయి.
- హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేయాల్సిందే : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

అసెంబ్లీ సాక్షిగా అమలుపరచబడిన 42 శాతం బీసీల రిజర్వేషన్ హక్కులకు భంగం కల్పించే విధంగా మధ్యంతర కోర్టు కేసులు వేయబడడం ప్రభుత్వ ఆధిపత్యానికి పరాకాష్టగా మారిపోయిందని డాక్టర్ బరిగల శివ అన్నారు.దేశం మొత్తంలో ఎలాంటి పోరాటం లేకుండా రాజ్యాంగానికి పూర్తి విరుద్ధంగా అమలు పరచబడుతున్న ఏకైక రిజర్వేషన్ ఏదైనా ఉందంటే అది కేవలం ఈడబ్ల్యూఎస్ మాత్రమే అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలను పలుమార్లు తేదీలు మార్చడానికి బలమైన కారణం కూడా రిజర్వేషన్ల హక్కులు అరించి వేయడం కోసమే అన్నట్లుగా కోర్టులలో నడుస్తున్న కేసుల వాదోపవాదములు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా క్యాబినెట్లో అన్ని రాజకీయ పార్టీల అంగీకారంతో అమలు చేయబడిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





# హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటి సిఎం

హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్,అక్టోబర్10(హన్మకొండ) :**

హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మార్చబోతున్నట్లు

- మిగతా 6లో..

# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

7

5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు

భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా



# కొట్లాడడమే జాగృతి లక్ష్యం

ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం

జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు

6



# దర్జాగా 'భూ' కబ్జా

## కాగితాలతో పనిలేదు

జిల్లా కలెక్టర్ల నివేదికలు పోలీస్ మున్సిపల్ అధికారులకు పనికిరావా !

భూమి హక్కులతో ఏమాత్రం సంబంధం లేదు

మున్సిపల్ బ్రోకర్ అధికారుల అక్రమ అనుమతులు

భూ కబ్జాదారులకు సహకరిస్తున్న మున్సిపల్ అధికారులను జైల్లో వేయాలి

13 సంవత్సరాలుగా చిత్రవధ అనుభవిస్తున్న సామాన్య పట్టదారులు

సుమారుగా 500 సార్లు కేయూ పోలీస్ స్టేషన్కు పిలిపించారు

ఆంధ్రావాలా తెలంగాణలో భూ కబ్జా

మహాప్రబ్రో సీపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ మా గోడు విని మాకు న్యాయం చేయండి

2





# హక్కుల "సాధనను" అణిచివేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర గవర్నర్ ఆమోదానికి పంపించినప్పుడు గవర్నర్ రాజముద్ర కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్న బీసీ సామాజిక వర్గాలను ముంచడం కోసం అగ్రవర్ణాల ఆధిపత్యం మరొకసారి చెలాయించుకోవడం కోసం మధ్యంతరంగా కోర్టులలో కేసులు వేయించి కిరికిరికి దిగడం చాలా దుర్మార్గమన్నారు.54 శాతానికి పైగా రావాల్సిన బీసీ రిజర్వేషన్ల హక్కులను గతంలో 37 శాతం పెంచి 2011 జనాభా లెక్కల ఆధారంగా ప్రస్తుతం 42 కు కుదిరించడం జరిగినప్పటికీ బీసీ సామాజిక వర్గ ప్రజలు దానిని అంగీకరించడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దానిని అసెంబ్లీలో ఆమోదించి అమలుపరచడం క్యాబినెట్ నిర్ణయం తదుపరి గవర్నర్ ఆమోదానికి సిఫారసు చేయడం అన్ని అనుకున్న విధంగా జరిగిపోయినప్పటికిని మధ్యస్థంగా కేసులు వేయడంలో ఉన్న కుట్ర బీసీ సామాజిక వర్గ ప్రజలను తీవ్రమైన నిరాశలోనికి నెట్టివేసింది అన్నారు.బహుజనుల హక్కులపై బలవంతుల దాడి కొనసాగడాన్ని చూస్తుంటే బీసీల హక్కులను బొంద పెట్టే వరకు వదిలేలా లేరన్నట్టుగా కనిపిస్తుంది అన్నారు.దొరికిందే అదును అసెంబ్లీ నిర్ణయాన్ని గౌరవించకుండా మధ్యస్థంగా అడ్డుపడడం ఎవరి కుట్రలో తెలంగాణ బీసీ సామాజిక వర్గం గమనించాల్సిన అవసరం ఉందన్నారు.పలు రిజర్వేషన్ల అమలులో రిక్కీ నిర్వహిస్తున్న కొంతమంది కుట్ర దారులను ప్రభుత్వంతోపాటు అగ్రవర్ణాలు పెంచి పోషిస్తున్నాయని పైసా అహంకారంతో బీసీలను శాసిస్తామనుకోవడం ఎర్రి చేష్టల వంటివన్నారు.ఇదిలా ఉండగా ఈడబ్ల్యూఎస్ ఓపెన్ లోకి అర్హత సాధించిన దివ్యాంగులను పక్కన పెడుతూ అదే దివ్యాంగులు రిజర్వేషన్లలోఎంపిక జరుగుతున్న పోస్టులలో కూడా అగ్రవర్ణాలకే పెద్ద పీట వేస్తున్నారని దానిని ప్రభుత్వం కావాలనే దివ్యాంగుల హక్కులను పక్కన పెడుతుందన్నారు.దీని మూలంగా ఈడబ్ల్యూఎస్ ఓపెన్ లో సకలంగులైన అగ్రవర్ణాలు దివ్యాంగుల రిజర్వేషన్లలో వికలాంగులైన అగ్రవర్ణాలనే ఎంపిక చేయడం జరుగుతుండడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతూ ఎటు తిరిగి అగ్రవర్ణాల సంఖ్యను పెంచడమే ప్రభుత్వం అంతిమలక్ష్యంగా పెట్టుకోవడాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు తట్టుకోలేకపోతున్నారని అన్నారు.దివ్యాంగులు అటు ఈడబ్ల్యూఎస్ ఓపెన్ లలో ఎంపిక కాకపోగా చివరకు దివ్యాంగుల రిజర్వేషన్లు కూడా ఎంపీక కావడానికి ఆస్కారం లేకుండా పోతుండడం ప్రభుత్వమే కావాలని సీక్రెట్ గా నడిపిస్తున్నట్లుగా తెలుస్తుండడంతో రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగుల హక్కులకు రక్షణ కల్పిస్తామని రాజకీయ, అధికార,నామినేటెడ్ పదవులలో దివ్యాంగుల రిజర్వేషన్లను పక్కగా అమలు పరస్తామని స్పష్టం చేసి ప్రస్తుతం మొండి చేయి చూపడం చాలా బాధాకరమన్నారు.ఒకవైపు బీసీల హక్కులను మరోవైపు ఎస్సీల రిజర్వేషన్లు హక్కులను దానితోపాటు దివ్యాంగుల హక్కులను ఎక్కడికక్కడ కాలరాస్తున్న అధికార యంత్రాంగాన్ని తెలంగాణ ప్రజలు క్షేత్రస్థాయిలో పసిగడుతున్నారని గుర్తించాలన్నారు.అసెంబ్లీలో తీర్మానించిన క్యాబినెట్ ఆమోదానికే రక్షణ లేకపోతే ప్రభుత్వాల పలుకుబడి ఎలా నిలబడుతుందని నిలదీశారు.పరిస్థితులను క్షేత్రస్థాయిలో బెరీజు వేస్తున్న ప్రభుత్వ అధికారులు బహుజన వర్గాలను దివ్యంగా సమాజాన్ని ఏర్పడని రీతిలో అణిచివేయడానికి ప్రభుత్వ పలుకుబడిని వాడుకుంటున్నారని తీవ్రంగా హెచ్చరించారు.జనాభా లెక్కలను తారుమారుచేస్తున్నప్పటికిని బహుజనులు ఓపిక పడుతున్నారన్నారు.కోర్టులలో కేసులు వేసిన పాపం ఎవరిదని నిలదీశారు.ఆరు శాతం జనాభా ఉన్న ఓసీలు సుమారుగా 12 శాతం రిజర్వేషన్లను అనుభవిస్తూ రాజ్యాంగానికి విరుద్ధమైన చట్టాలను నడిపించుకుంటూ అమలుపరచుకుంటున్నారన్నారు.తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధి లేదన్నారు.ఒకవైపు అసెంబ్లీలో తీర్మానం అయ్యాక అక్రమంగా కోర్టులలో కేసులు వేయడం ఎంతవరకు సమంజసం ఇలాంటి నీతిమాలిన పనులను చేయిస్తుంది ఎవరంటే సూటిగా అడిగారు. ఈడబ్ల్యూఎస్ ఎక్కడ తీర్మానం జరిగిందో ఏ పద్ధతిలో ఇట్టి రిజర్వేషన్లను ప్రభుత్వాలు అనుమతులు లేకుండా అమలుపరుస్తున్నాయో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.భారత రాజ్యాంగానికి విరుద్ధంగా అమలుపరుస్తున్న నిర్ణయాలను అన్నిటిని రానున్న కాలంలో రద్దు పరచక తప్పదు అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి కేసులు లేకుండా సజావుగా అమలుపరుస్తున్న ఏకైక స్కీం మాత్రం లిక్కర్ శాఖ దేనని రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న బ్రాండ్ షాపులకు వేయబడ్డ టెండర్లలో ఎక్కడ చిన్న అలజడి లేదని ఎక్కడ చిన్న కోర్టు కేసు లేదని ప్రభుత్వానికి గుర్తుచేశారు. ప్రభుత్వం నిర్ణయిస్తున్న ప్రతి అంశం కోర్టుల చుట్టు తిరుగుతే ప్రభుత్వాలకు విలువ ఉంటుందా అంటూ గుర్తు చేశారు.ప్రభుత్వాలైన న్యాయస్థానాలైనా జనాభా లెక్కలను పరిగణలోనికి తీసుకోకుండానే జనాభా లెక్కల ఆధారాలను పసిగట్టకుండానే రిజర్వేషన్లను అమలుపరిచే స్థాయికి దిగజారిపోయాయని సూటిగా ప్రశ్నించారు.అధికారం చేతుల్లో ఉంటే ఏ లెక్కలు అక్కరలేదు అన్ని అనుకున్న విధంగా అమలు జరిగిపోతాయని ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఏకపక్ష నిర్ణయాల అమలు ధోరణి స్పష్టంగా వెల్లడిస్తుందన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన చర్చనీయంశంగా మారిన విషయం స్థానిక సంస్థల ఎన్నికలదని అట్టిది బీసీ రిజర్వేషన్ల కేసు కోర్టు తీర్పుపై ఆధారపడి ఉండగా సుప్రీం ధర్మాసనం హైకోర్టుపై నెట్టివేయడం హైకోర్టులో వాదనను నడుస్తుండడం ఇదంతా గమనిస్తుండగా అసలు కేసులు ఎందుకు వేయబడ్డాయి కాలయాపన ఎందుకు జరుగుతుంది అనేది ప్రదానంశంగా మారిపోయిందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేల సంఖ్యలోని గ్రామాలను గ్రామస్థాయి పాలన కోసం నాయకులు లేకుండా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని అలాంటిది రాజకీయం ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదం అని గుర్తు చేశారు.రాష్ట్ర నలుమూలల రిజర్వేషన్ల హక్కులపై రాజ్యాంగబద్ధమైన పోరాటాలు సాగుతూనే ఉన్నాయన్నారు. బహుజనలను భాదిస్తే ప్రభుత్వాల పతనము తప్పదన్నారు.వంచించే వాళ్ల ఉన్నంతకాలం మోసపోయేవారు ఉంటారనేది ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ప్రతి అంశం తెలియజేస్తుందన్నారు.పార్టీల జెండాలు పక్కనపెట్టి బహుజనులు ఐక్యమత్యంగా ఏర్పడాలని హక్కుల సాధనలో భాగంగా ధైర్యంతో కూడిన సాహసాలను ప్రదర్శిస్తే తప్ప అణిచివేతను కుట్రలను దాడులను కేసులను న్యాయస్థానాల కేసులను ప్రభుత్వాల తిరోగమ పరిపాలనను ఎదురుకోలేమని స్పష్టం చేశారు.తెలుగు రాష్ట్రాల్లో బహుజనులు పరిజ్ఞానవంతులవుతున్నారని రాజకీయ చైతన్యాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి వైపు కదులుతున్నారని వాళ్ళ ఉనికిని నిలువరిస్తే తప్ప ప్రభుత్వాల పలుకుబడి సాగదనేది స్పష్టంగా తేలిపోవడంతో మొదటగా రిజర్వేషన్లను అణిచివేస్తూ క్రమకరమైన బహుజనుల హక్కులను కాల రాసుకొని ప్రతి శాఖలో ఉన్నతస్థాయిలో అర్హత లేని వ్యక్తులను నియమించుకొని ప్రభుత్వాల పబ్బం గడుపుకోవాలని ప్రభుత్వాల స్వభావాలను అభివృద్ధి పరచుకోవాలని తహతలాడుతున్నట్లుగా కనిపిస్తుందన్నారు.ప్రభుత్వాల మంచితనం ప్రభుత్వాలు చెడుతనం ప్రజలకు బహుజనులకు షెడ్యూల్ కులాలకు కల్పిస్తున్న హక్కులను బట్టి మాత్రమే తెలిసిపోతుందని ఇప్పటికే అసెంబ్లీ సాక్షిగా అమలుపరిచిన రిజర్వేషన్లను రిజర్వేషన్ల ఫలాలను ఇప్పటికీ అనుకున్న స్థాయిలో ప్రభుత్వ అమలుపరచలేకపోవడం పూర్తిగా విఫలమవుతున్నట్లుగా కనిపిస్తుందన్నారు.బీసీల 42 శాతం హక్కులను కల్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోకపోతే ఉద్యమకారులు పోరాట యోధులు బహుజన వర్గాలు ముందుండి పోరాడి హక్కులను సాధించుకుంటాయని అలాంటి హక్కుల సాధనలో బీసీ మేధావులు షెడ్యూల్ కులాల మేధావులు అణగారిన మేధావులు సామాజిక వర్గం మేధావులు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.

## మానసిక ప్రధమ చికిత్స లో సైకాలజిస్టుల ప్రపంచ రికార్డు






**హన్మకొండ జై భీమ్ న్యూస్ :-**

మనో జాగృతి సంస్థ 101 మంది సైకాలజిస్టు నిపుణులతో కౌన్సిలింగ్లో ప్రాథమిక చికిత్స అనేటువంటి వినూత్నమైన ప్రయత్నం చేసి మానసిక త త్వవేత్త చే ట్రైనింగ్ ఇచ్చి ఒకేసారి 200 విద్యార్థులకు వారు వారి విద్యార్థి దశలో ఎదుర్కొనే సమస్యలపై చక్కని ఉదాహరణలతో సైన్సును జోడిస్తూ జీవితంలో ఉపయోగపడు విషయాలు చర్చిస్తూ వాటిని అతిగామించే పద్ధతులను ధైర్య సాహసాలను ఏ విధంగా పెంచుకోవాలి తదితర విషయాలు ప్రముఖ మానసిక తత్వవేత్తల చే ఈ అతిపెద్ద ప్రపంచ రికార్డును సృష్టించారు హైదరాబాదులో గల యూనిసెంట్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 200 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షరీఫ్ హనీఫ్ అఫీషియల్ రికార్డ్స్ ఆఫీసర్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్. అతిధులు డాక్టర్ ఆశ గారు ఫౌండర్ ఆఫ్ ఆశ ద హెూప్కామేశ్వరి గారు యూనిసెంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్సునీల్, కుమార్ గారు యూనిసెన్ స్కూల్ చైర్మన్, శ్రీమతి గీత చల్లగారు మనో జాగృతి ఫౌండర్, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ముందుకు వెళ్తున్నారు సైకాలజిస్టులు చేయు ఈ ప్రత్యేకమైన కార్యక్రమానికి హనుమకొండ నుండి గంగిశెట్టి శ్రీవిద్యను ఒక అసోసియేట్ రిహాబిటేషనల్ సైకాలజిస్ట్ గా పాల్గొన్నందుకు ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ప్రపంచ మానసిక దినోత్సవం సందర్భంగా ఇలాంటి అద్భుతమైన కార్యక్రమం పాల్గొన్నందుకు అందుకు ఎంతో గర్విస్తున్నాను అని తెలియజేయడం జరిగింది.

# దర్జాగా "భూ" కబ్జా





**కాగితాలతో పనిలేదు**
**జిల్లా కలెక్టర్ల నివేదికలు పోలీస్ మున్సిపల్ అధికారులకు పనికిరావా !**
**భూమి హక్కులతో ఏమాత్రం సంబంధం లేదు**
**మున్సిపల్ బ్రోకర్ అధికారుల అక్రమ అనుమతులు**
**భూ కబ్జాదారులకు సహకరిస్తున్న మున్సిపల్ అధికారులను జైల్లో వేయాలి**
**13 సంవత్సరాలుగా చిత్రవధ అనుభవిస్తున్న సామాన్య పట్టదారులు**
**సుమారుగా 500 సార్లు కేయూ పోలీస్ స్టేషన్కు పిలిపించారు**
**ఆంధ్రావాలా తెలంగాణలో భూ కబ్జా**
**మహాప్రభ్రో సీపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ మా గోడు విని మాకు న్యాయం చేయండి**

**హన్మకొండ క్రైం జై భీమ్ న్యూస్:-**

భూ కబ్జాదారులు ఏది చెప్తే అదే వేదం కలెక్టర్ల నివేదికలతో పనిలేదు భూహక్కుదారులకు రక్షణ లేదు అనే విధంగా హన్మమకొండ జిల్లాలోని నగరం నడిబొడ్డున గుండ్ల సింగారం గ్రామంలోని కుమార్ పల్లి రెవెన్యూ శివారులో గల సర్వే నెంబర్ 1 లో జరుగుతున్న కరుడుగట్టిన భూకబ్జాలను భగవంతుడు కూడా అడ్డుపడలేకపోతున్నారని ముస్లిం పట్టాదారులు తీవ్రమైన మనోవేదన గురవుతున్నారు.కబ్జా భూమిలో పాగా వేసిన కరుడుగట్టిన భూకబ్జాదారులు ముస్లిం పట్టాదారులను అరిగోసపెట్టుకుంటూ కొంతమంది మున్సిపల్ బ్రోకర్ అధికారులచే దొడ్డి దారిన మంజూరు చేయబడిన అక్రమ అనుమతులతో రాజకీయ పలుకుబడిని ప్రయోగిస్తూ కరుడుగట్టిన కబ్జాలను కండ్లెదుటే సునాయాసంగా చేస్తుండడం దానికి అధికార యంత్రాంగం వత్తాసు పలుకుతుండడం తీవ్రమైన చర్చకు దారితీస్తుంది.13 సంవత్సరాలుగా కేయూ పోలీస్ స్టేషన్ చుట్టూ చెక్కర్లు కొడుతున్న పట్టాదారులకు ఏమాత్రం న్యాయం జరగకపోగా ఇప్పటికే అక్రమంగా నాలుగు భవనాలు నిర్మించుకున్న భూ కబ్జాదారులకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పోటీపడి సహకరిస్తూ నిజమైన భూహక్కులు కలిగిన పట్టాదారులను చిత్రహింసలు పెడుతూ పలు కేసులలో ఇరికిస్తున్నారని తీవ్రమైన మనోవేదన చెందుతున్నారు.అధికారులు మారుతున్న ప్రతిసారి రాజకీయ పలుకుబడి ఉపయోగించి పట్టాదారులను స్టేషన్ లోనికి పిలిపిస్తుండడం విచారణ పేరుమీద కేసులు పెట్టిస్తుండడం పట్టా దారుల భూమిని యదేచ్ఛగా కబ్జాలు చేస్తుండడం ఇదంతా గమనిస్తున్న అధికార యంత్రాంగం రాజకీయ ప్రజా ప్రతినిధులు భూకబ్జాదారులను తెగ మెచ్చుకోవడం చకచకా జరిగిపోతున్నాయని దానివల్ల సామాన్యులకు రక్షణ కల్పించాల్సిన అధికార యంత్రాంగం భూకబ్జాదారుల మోజులో పడి దగ్గరుండి మరీ కబ్జాలు చేయిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి.ఒకవైపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా సంస్థ పెద్దపెద్ద భవనాలను రెప్పపాటులో కూల్చివేస్తూ అక్రమ మున్సిపల్ అనుమతులు పొందుకొని నిర్మించిన భవనాలను కూడా లెక్కచేయకుండా కూల్చేస్తుండగా,దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తుండగా ఇక్కడ మాత్రం అక్రమ అనుమతులు ఉంటే చాలు ఎంతటి భూమినైనా కబ్జా చేయడానికి మూడు శాఖలు తోడుంటే సరిపోతాయనే విధంగా భూ కబ్జాదారుల ఆగడాలకు హద్దులు లేకుండా పోతున్నాయి.రక్షించాల్సిన అధికారులే కేసుల మీద కేసులు పెడుతూ విపరీతంగా బెదిరిస్తుంటే ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచక చావే శరణ్యం అనే విధంగా భూహక్కుదారులు బాధపడుతున్నారు.వందల ఆధారాలను చూపిస్తున్న వాటన్నిటిని తృణప్రాయంగా చెత్తబుట్టలో పారవేస్తూ యదేచ్ఛగా కబ్జాలు చేసుకోమని పోలీస్ అధికారులే సపోర్టు అందిస్తున్నట్లుగా భూకబ్జాదారులు కబ్జా నిర్వహిస్తున్న మోఖ మీద నేరుగా అధికారుల పేర్లు ప్రస్తావిస్తూ సామాన్య భూకబ్జాదారులను తీవ్రమైన భయాందోళనలకు నెట్టివేస్తున్నారు.పోలీస్ మున్సిపల్ అధికారుల తెలివి కాకపోతే ప్రస్తుతం కబ్జా చేయబడుతున్న భూమికి, రిజిస్టర్ డాక్యుమెంట్ భూమికి ఏ విధమైన సంబంధం లేదని గుర్తించాల్సింది పోయి ఉత్తర దక్షిణం హద్దుల కొనుగోలు చేసుకున్న భూమిని ఎప్పుడూ అమ్మేసుకొని వెంచర్లు చేసుకుని దొంగసాధాపత్రాన్ని సృష్టించుకుని తూర్పు వైపు ఉన్న భూములు కబ్జా చేస్తున్నారని వందలసార్లు ఆధారాలను వెల్లడించినప్పటికీ సదరు భూకబ్జాదారులు ఎటువైపు చూపిస్తే అటువైపు తనదే భూమి అని కాగితాలతో కలెక్టర్ నివేదికలతో ఏమాత్రం సంబంధం లేదనే విధంగా అధికారుల ఒత్తిళ్లు పట్టాదారులపై దినదినానికి పైచాచికంగా పెరిగిపోతున్నాయని తీవ్రంగా బాధపడుతున్నారు. భూకబ్జాదారులను రక్షించడమే బాధ్యతగా భావిస్తున్న అధికారులారా సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాల్సింది ఇదేనా అంటూ హన్మమకొండ సమాజం ప్రశ్నిస్తుంది.పోలీస్ అధికారుల పేర్లు చెప్పు పట్టదారులను తీవ్రమైన మనోవేదన గురిచేస్తూ చకచగా అక్రమ బిల్డింగులను నిర్మించడమే కాకుండా ఖాళీ స్థలాన్ని మొత్తం కబ్జా చేస్తుండడం ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కరుడుగట్టిన కబ్జాగా రికార్డు సృష్టించబోతుందని పట్టదారులు తెలుపుతున్నారు.అన్ని వింటున్న అధికారులు నిజాయితీ వైపు నిలబడేది పోయి భూకబ్జాదారుల్ని పెంచి పోషించడం ఎంతవరకు సబబో వ్యక్తిగతంగా పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది .కబ్జాదారులు కొన్న భూమి ఎంత... అమ్మిన భూమి ఎంత... బేరీజు వేసి లెక్కలు తేల్చి కబ్జాలను నిర్ధారించి బోక్కలో వేయాల్సిన అధికారులు పదుల సంఖ్యలో పట్టాదారులపై కేసులు పెడుతూ మానసికంగా బెదిరిస్తూ వేధింపులకు గురిచేస్తూ భూకబ్జాదారులకు సంబంధంలేని మోకా మీద నేరుగా పని చేసుకునే విధంగా సహకరిస్తున్నారని సాధారణ భూపట్టాదారులు ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారైనందున వారికి ఎక్కడ న్యాయం జరగడం లేదని లబోదిబోమంటూ నెత్తినోరు బాదుకుంటున్నారు.మహిళలు అని చూడకుండా భూకబ్జాదారులు విపరీతమైన బూతులు తిడుతున్నారని.అసాంఘిక శక్తులను వెంటవేసుకొని భూములు కబ్జా చేస్తుండగా పోలీస్ అధికారుల సూచన మేరకు సీసీ కెమెరాలు నిర్మించుకొని ఇటు పట్టదారులను పట్టాదారులకు సహకరిస్తున్న వాళ్లను పోలీస్ అధికారులచే బెదిరింపులకు గురి చేస్తున్నారని పట్టాదారులు ఆందోళన చెందుతున్నారు.ఒక్క ఫోన్ తో పట్టాదారులపై కేసులు నమోదు చేయిస్తున్న కాంగ్రెస్ నేతను ఇటు పోలీసు అధికారులు అటు మున్సిపల్ అధికారులు మరోవైపు భూపట్టదారులకు అన్ని హక్కులు కల్పించి నిజమైన ఆర్డర్స్ లను మంజూరు చేసిన రెవెన్యూ అధికారులు కూడా ఏ మాత్రం పట్టించుకోకుండా సంవత్సరాల తరబడి కార్యాలయంలో చుట్టు తిప్పుతూ మానసికంగా ఆర్థికంగా శారీరకంగా వేధింపులకు గురి చేయడమే కాకుండా కబ్జా నిర్మాణాలకు కబ్జాదారులకు సహకరిస్తున్న తీరు కనివిని ఎరుగని రీతిలో కొనసాగుతుందని పట్టాదారులు మనోవేదన చెందుతున్నారు.ప్రజా పాలనలో భూహక్కుదారుల రక్తం తాగుతున్న భూకబ్జాదారులకు సహకరిస్తున్న మున్సిపల్ అధికారులను జైల్లో వేయాలని ముస్లిం పట్టాదారులు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ను వేడుకుంటున్నారు.భూమి హక్కులకు సామాన్య ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు రాజకీయ అహంకారపు బలవంతపు కబ్జాలో నలిగిపోతున్న బాధితులను సామాన్య భూహక్కుదారులను తీవ్రమైన హింస పెడుతున్నారని పట్టాదారులు కన్నీరు పెట్టుకుంటున్నారు.13 ఏళ్లుగా కొనసాగుతున్న భూపత్రాల విచారణకు ఎక్కడ చిన్న న్యాయం జరగకపోవడం ఎంతటి మనోవేదనను గురిచేస్తుందో భూహక్కుదారులైన పట్టదారుల బాధను చూస్తే అర్థమయిపోతుందని వేదన పడుతున్నారు.మహా ప్రభో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ మా గోడు పట్టించుకోండంటూ మాకు భూకబ్జాదారుల నుండి రక్షణ కల్పించండి అంటూ దీనమైన స్థితిలో పట్టాదారులు వేడుకుంటుండడం అత్యంత బాధాకరం.ఇంతకుముందు ఇదే భూకబ్జాదారులపై పలు పోలీస్ స్టేషన్లలో కబ్జాలు నిర్వహిస్తున్నారనే నేపథంతో మాజీ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపీఎస్ ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేయడంతో రంగంలోనికి దిగిన పోలీసు అధికారులు రెండు రోజుల వ్యవదిలోనే నివేదికను సిద్ధపరిచి సీపికి ఇవ్వగా సాధారణ భూపట్టాదారులకు సహాయం చేసిన విధానాన్ని బట్టి సీపి ఏవి రంగనాథ్ ఐపీఎస్ కు పాలాభిషేకాలు చేసిన సందర్భాలు మర్చిపోకముందే రాజకీయం అండగా ఉంటే మునిసిపల్ అధికారులు అక్రమంగా అనుమతులు మంజూరు చేస్తే పోలీస్ అధికారుల సహకారం ఉంటే ఎంతటి భూమినైనా సురక్షితంగా కబ్జాలు నిర్వహించుకోవచ్చునని తెలిపోతుందని గుండ్ల సింగారం సర్వేనెంబర్ 1లో జరుగుతున్న అక్రమ కబ్జా అక్రమ నిర్మాణాలు అక్రమ మున్సిపల్ అనుమతులు పూర్తిగా సంభోదించాల్సి వస్తే కరుడుగట్టిన కబ్జాలో అందివేసిన చేయి ఎవరిది అంటూ పట్టాదారులు నిలదీస్తున్నారు.హన్మకొండ ఏసీపి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమక్షంలో ఇరు వర్గాల భూపాత్రాలను పరిశీలించి పరీక్షించడమే కాకుండా నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగే విధంగా సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ చొరవ చూపాలని అదేవిధంగా దొంగ పత్రాలకు లెక్కలేనన్ని అక్రమ అనుమతులు మంజూరు చేస్తున్న కొంతమంది మున్సిపల్ బ్రోకర్ అధికారులను తక్షణమే శిక్షించాలని పట్టాదారులు వేడుకుంటున్నారు.

కబ్జా "ముసుగులో" కరకు "నోట్లు" త్వరలో..

# నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని విద్యార్థులు రైతులకు చేరువ చేయాలి : డాక్టర్. సత్య శారదా





**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ఎల్కుర్తి హవేలీ గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు నిర్వహించిన రైతు సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్.సత్య శారద , వ్యవసాయ విద్యార్థులు ,శాస్త్రవేత్తలు మరియు రైతులకు మధ్య వారధిగా ఉండి నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని రైతాంగానికి పరిచయం చేయాలని అన్నారు.రానున్న కాలంలో వ్యవసాయంలో జరిగే నూతన మార్పులకు, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులను సన్నద్ధం చేస్తూ వారికి తోడుగా నిలబడాలని కోరారు.అలాగే సదస్సు నిర్వహించి ఆధునిక పద్ధతులను రైతులకు అర్థమయ్యేలా చెప్పడమే కాక చూపిస్తున్నందుకు అభినందించారు. ప్రస్తుత వ్యవసాయంలో వరి, పత్తి పంటల కోతలు ఉన్నందున మార్కెటింగ్ పరంగా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంది. వరి కొనుగోలు కేంద్రాలను, పత్తి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ సహపరిశోధన సంచాలకులు డాక్టర్ ఉమా రెడ్డి గారు రైతులు తక్కువ ఖర్చుతో అత్యధిక దిగుబడిని పొందడానికి, నేల ఆరోగ్యాన్ని తప్పకుండా కాపాడాలని, ఎరువులను మోతాదుకు మించి వాడకూడదని, కూలీల కొరత వల్ల వ్యవసాయంలో యాంత్రికరణను రైతులు అలవర్చుకోవాలని కోరారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వరీ పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, గింజ మచ్చ తెగులు మరియు కంకి నల్లి నివారణ చర్యలను వివరించారు. అధిక వర్షాల వల్ల పత్తి పంటలో ఎండు తెగులు మరియు కాయ కుళ్ళ తెగులు గురించి వివరించారు. యాసంగి లొ వివిధ పంటలను విత్తన శుద్ధి చేసి పురుగు తెగులు నివారించుకొని అధిక దిగుబడి పొందాలని వివరించారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారినీ కె.అనురాధ మాట్లాడుతూ పత్తి రైతులు తప్పకుండా " కెపాసి కిసాన్ యాప్" లో పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొందరు అభ్యుదయ రైతులు వారి అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. రైతులు వారి సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. వీటితో పాటు భాగంగా వరల్డ్ ఎగ్ డే సెలబ్రేషన్స్ కూడ జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బి.వి. రాజ్ కుమార్, డాక్టర్ ఆర్. విశ్వతేజబీ వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ రమేష్ , డాక్టర్ జె.నరేందర్ ,గోపిక , ప్రజ్ఞ , కృషి విజ్ఞాన కేంద్రం, మామునూర్ శాస్త్రవేత్తలు డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసు , మండల రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ , 9 గ్రామాల రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్పిరియన్స్ ప్రోగ్రామ్ విద్యార్థి, విద్యార్థినులు,ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేసినందుకు రైతులకు,అధికారులకు,ప్రైవేట్ కంపెనీ వారికి, మీడియా మిత్రులకు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ సింహం... బెంబేలేత్తుతున్న జనం

**వెంటాడతాయి, వేటాడతాయి -ఐనవోలులో వీధి కుక్కల బెడద**
**బయటకు రావాలంటే జంకుతున్న ప్రజలు**
**పట్టించుకోని అధికారులు**

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**




గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలు ఇప్పుడు ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారుతున్నాయి.విశ్వాసానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే కుక్కలు ఇప్పుడు దాడులు చేస్తున్నాయి. కానీ ఆ కుక్కలే మనుషుల ప్రాణాలు తోడేస్తున్నాయి. రక్తం రుచి మరిగినట్లుగా మనుషులపై దాడి చేసి కరుస్తున్నాయి. గ్రామాల్లో కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రక్షణగా నిలవాల్సిన గ్రామ సింహాలు ప్రజలపైనే దాడులకు తెగబడుతుండడం పట్ల ఆందోళన వ్యక్తం అవుతుంది.ఐనవోలు గ్రామంలో శు నకాల స్వైర విహారంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు జంకుతున్న పరిస్థితులు నెలకొన్నాయి.చిన్నారులపైనా వీధికుక్కలు కోరలు చాస్తున్నాయి.పిల్లలు ఒంటరిగా కనిపిస్తే చాలు విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నాయి.కుక్కల దాడిలో ఇప్పటికే కొందరు పిల్లలు హాస్పత్రుల పాలయ్యారు.

**బయటకు రావాలంటే.. భయం భయం..**

ఐనవోలు గ్రామంలో కుక్కల బెడద కారణంగా కాలు బయట పెట్టాలంటేనే ప్రజలు భయం భయంగా వెనకడుగు వేస్తున్నారు.మండలం కేంద్రంలో ప్రతిరోజు ఏదో ఒకచోట కుక్కల దాడిలో ఎవరో ఒకరు గాయపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. చిన్న పెద్దా అని తేడా లేకుండా ప్రతి ఒక్కరిపై కుక్కలు దాడులకు దిగుతున్నాయి.కుక్కల స్వైర విహారంతో పిల్లలను బయటకు పంపించేందుకు తల్లిదండ్రులు వెనకడుగు వేసే పరిస్థితి ఏర్పడింది. వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలను చూసి ప్రజలు వణికిపోతున్నారు.

**నియంత్రణ చర్యలు శూన్యం..**

కుక్కల దాడుల్లో నిత్యం ఎంతోమంది గాయపడుతున్నప్పటికీ దాడుల నియంత్రణ చర్యలు మాత్రం కనిపించడం లేదని ఐనవోలు మండల బిఆర్ఎస్ నాయకులు గడ్డం రఘువంశీ గౌడ్ అన్నారు.కుక్కల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న వారి బాధలు వర్ణనాతీతం గా మారాయన్నారు. ఈ మధ్య కాలంలో పలు కాలనీలలో చిన్నారులపై వీధి కుక్కలు దాడులు చేసి గాయాలు చేసిన సంఘటనలు గ్రామంలో అనేకం ఉన్నాయి. మరోమారు పెద్ద ప్రమాదం చోటు చేసుకోక ముందే అధికారులు స్పందించి వీధి కుక్కలను బెడద నుంచి ప్రజలను విముక్తులను చేయాలన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న మైనర్‌తో ఇద్దరు అరెస్ట్

**బంగారం, నగదు, ద్విచక్ర వాహనం స్వాధీనం**
**పరకాల ఏసీపీ సతీష్ బాబు వివరాలు వెల్లడి**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల్లో ఒక మైనర్ సహా ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా 10 గ్రాముల బంగారం, ?13,000 నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు మీడియా సమావేశంలో తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, నిందితులు ఇటీవల ఆత్మకూర్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఇళ్లలోకి చొరబడి బంగారు నగలు, నగదు దొంగిలించినట్లు విచారణలో తేలింది. నిందితుల వద్ద నుండి దొంగిలించిన ఆభరణాలు, నగదు, వాహనం స్వాధీనం చేసుకున్నామని, మూడవ నిందితుడు పరారీలో ఉన్నాడని తెలిపారు. ఈ సమావేశంలో ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కును అందించిన సీ.పీ

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

రోడ్డు ప్రమాదం మరణించిన ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా 5లక్షల ప్రమాద బీమా చెక్కును కానిస్టేబుల్ భార్య కీర్తికి అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న పి. హతీరామ్ గత సంవత్సరం మే నెల 10వ తారీకున జరిగిన రోడ్డు ప్రమాదం కానిస్టేబుల్ హతీరామ్ మరణించాడు. ఈ సందర్బంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్ల ను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**దేశ భవిష్యత్తు ఆడపిల్లలపై ఆధారపడి ఉంది**





**వరంగల్ జిల్లా (సంగెం) జై భీమ్ న్యూస్**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల సహకారంతో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం, అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు శుక్రవారం సంగెం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ నుండి కె. ఫ్లోరెన్స్, మండల విద్యాధికారి జి. రాము, వైద్యశాఖ నుండి డిప్యూటీ డెమో కె. అనిల్ కుమార్, డాక్టర్ రాకేష్, పోలీస్ శాఖ నుండి కె. వంశీకృష్ణ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త పావని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. ఎవరి వద్దనైనా మాదకద్రవ్యాల వినియోగం గమనించినట్లయితే వెంటనే 1908 నంబర్‌కి సమాచారం ఇవ్వాలి. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించి దేశ అభివృద్ధికి తోడ్పడాలి అని సూచించారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఆత్మ నియంత్రణ, లింగ సమానత్వం, అక్షరాస్యత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. మత్తు పదార్థాలు ఆరోగ్యానికి తీవ్ర హానికరం" అని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి రాము మాట్లాడుతూ, ఏ సమస్య వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలి. సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగిన మహిళలను ఆదర్శంగా తీసుకోవాలి" అన్నారు. పోలీస్ శాఖకు చెందిన వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో యువత మత్తు పదార్థాల వలలో పడకూడదు. చదువుతో, క్రమశిక్షణతో ఉన్నత స్థానాలను సాధించాలి. ఎలాంటి సమస్య వచ్చినా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ విద్యార్థుల పక్షాన ఉంటుంది" అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పావని మాట్లాడుతూ, దేశ అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది. వారు ప్రలోభాలకు లోబడకూడదు. మత్తు పదార్థాల సమాచారం తెలిసిన వెంటనే 1908 లేదా 14446 నంబర్లకు సమాచారం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు నృత్యాలు, నాటకాలు, ఉపన్యాసాలు, పాటల ద్వారా అవగాహన సందేశాలు అందించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## యువతలో అవగాహన పెంచిన జాగృతి పోలీస్ కళా బృందం

**హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు**





**వరంగల్ (హసన్‌పర్తి) జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో శుక్రవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామం సమీపంలోని ఎంజేపీటీబీసీఆర్ గర్ల్స్ హై స్కూల్ (వర్ధన్నపేట)లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు మాట్లాడుతూ ు యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ మోసాలు, బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు, డయల్%-%100 సేవలు, షీ టీమ్స్, ఈవ్‌టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి అంశాలపై విద్యార్థినులకు విపులంగా వివరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ 1930 కు ఫోన్ చేయాలని సూచించారు. జాగృతి పోలీస్ కళా బృందం సభ్యులు పాడిన సామాజిక స్పృహ కలిగించే పాటలు విద్యార్థినులను ఆలోచింపజేశాయి. కార్యక్రమానికి హై స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, అధ్యాపక బృందం, ఉమెన్ ఎఎస్ఐ నాగమణి (కళా బృందం ఇన్‌చార్జ్), బ్లూ కోట్ కానిస్టేబుల్స్, కళాబృంద సభ్యులు హెడ్ కానిస్టేబుళ్ళు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, కానిస్టేబుళ్ళు పూల్ సింగ్, హోమ్ గార్డు శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 450 మంది విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్. కే. పద్మజాకి ఘనంగా సన్మానం



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

ఈరోజు మహిళా ఇంజనీరింగ్ కళాశాల కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ను పురస్కరించుకొని ఇంటర్నేషనల్ మల్టీ డిసిప్లరీ రీసెర్చ్ ఫౌండేషన్ అమరావతి వారు ఈ సంవత్సరం గాను ఇండో ఆసియన్ అలంటూరి డిస్టిబ్యూషడ్ ఫ్యాకల్టీ అవార్డు 2025 ను డాక్టర్ కే. పద్మజా, సహాయ ఆచార్యులు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, కాకతీయ యూనివర్సిటీ కి ప్రధానం చేసినారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. బిక్షాలు , టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ పరిశోధక విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొని ఘనంగా సన్మానించారు.డాక్టర్ కే. పద్మజా 27 సంవత్సరముల నుండి కంప్యూటర్ సైన్స్ ఆచార్యులుగా పని చేస్తున్నారు. ప్రస్తుతం 15 సంవత్సరముల నుండి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కొత్తగూడెంలో పనిచేస్తూ ఎంతోమంది ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసినారు. వీరు 2022లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్డీ పట్టా పొందినారు. ఇప్పటివరకు దాదాపు 13 జాతీయ అంతర్జాతీయ పరిశోధన పత్రాలను సమర్పించినారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మేధో దివ్యాంగులైన చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం







**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం (వరల్డ్ మెంటల్ హెల్త్ డే) ను పురస్కరించుకొని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన "మిషనరీస్ ఆఫ్ ఛారిటి", కాశిబుగ్గ, వరంగల్ లోని మేథో దివ్యాంగులైన చిన్నారులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ హాజరై, మాట్లాడుతూ "మానసిక దివ్యాంగులను చేరదీసి, వారిని ఏ విషయంలోనూ తక్కువ చేసి చూడొద్దన్నారు. దివ్యాంగులకు సేవ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. న్యాయ సేవలు, సహకారం కోసం న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. భవిష్యత్తులో వీరికి కావలసిన అన్ని రకాల వైద్య సేవలకు మమ్మల్ని సంప్రదించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, డిప్యూటి లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీనివాసరావు, ఇంతెజార్గంజ్ సబ్ ఇన్స్పెక్టర్లు టీ.తేజ, ఎన్.వెంకటేశ్వర్లు డా.క్యూరీ, డా.అనూహ్య,సిస్టర్ సవీన మరియా,సిస్టర్ అంజలిక మరియా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేథో దివ్యాంగులకు పండ్లు, స్వీట్లను అందించి, వారితో కలిసి కాసేపు సరదాగా గడిపారు.

## రాష్ట్ర స్థాయి కన్నడ రాజ్యోత్సవ అవార్డు ఎంపికకు సలహా కమిటీ సభ్యుడిగా మారుతీ బౌద్ధే నియమాకం

**బీదర్ జిల్లా (కర్ణాటక) జై భీమ్ న్యూస్ :**



కర్ణాటక రాష్ట్ర స్థాయి కన్నడ రాజ్యోత్సవ అవార్డు ఎంపికకు సలహా కమిటీ సభ్యుడిగా మారుతీ బౌద్ధే నియమితులయ్యారు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం కన్నడ మరియు సాంస్కృతిక శాఖ అందించే 2025 కన్నడ రాజ్యోత్సవ అవార్డుకు అవార్డు గ్రహీతలను ఎంపిక చేయడానికి అడ్వైజరీ కమిటీ సభ్యునిగా సామాజిక కార్యకర్తను నియమించడంపై డాక్టర్ కాశీనాథ్ చెల్వ, దశరథ్ గురు, విఠలాదాస్ ప్యాగే, మహేశ్ గోరానాల్కర్, వినయ్‌కుమార్ మాలాగే, వినోద్ బంధగే, మహాలింగ బెల్దాల, శంభురవ సాగర్, కంటెప్ప పూజారి, రాజ్‌కుమార్ వాఘమారే, ఉదయ నాయక్, రాహుల్ హలేపుర్గికర్, అరుణ్ పటేల్, శ్రీమంత్ జోషి తదితరులు ప్రభుత్వానికి తమ హర్షం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**





**జై భీమ్ న్యూస్ ( హన్మకొండ )**

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు త్వరగా ప్రారంభించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సెర్ప్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఖరీఫ్-2025 -26 సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలుపై ధాన్యం కొనుగోలు కమిటీ ప్రతినిధులు, సీసీలు, ఏపీఎం లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలన్నారు. వ్యవసాయ అధికారులు జారీ చేసిన టోకెన్ కలిగిన రైతుల వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వారు సక్రమంగా పుస్తక నిర్వహణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా టోకెన్ ఇచ్చిన రైతులకు మాత్రమే గన్నీ బ్యాగులను ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు అయిన త్రాగునీరు, నీడ కొరకు షెడ్డు, కరెంటు, లైట్ సౌకర్యము, మహిళా రైతుల కొరకు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పి.పి.సి కేంద్రానికి ఇచ్చిన ప్యాడీ క్లీనర్లను అన్నిటిని వాడాలని తెలియజేశారు. అలాగే కమలా పూర్, హసన్ పర్తి మండలాలలో వరి కోతలు మొదలైనందున సోమవారం వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ డీపీఎం రాజేంద్రప్రసాద్, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ , జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, అన్ని మండల వ్యవసాయ అధికారులు,అన్ని మండల ఏపీయం లు,సీసీలు, కొనుగోలు కమిటీ పుస్తక నిర్వాహకులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

**బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని**

**హైదరాబాద్,అక్టోబర్10(హన్మకొండ):**

బీసీ రిజర్వేషన్ల అంశంలో అసుల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతం దాటొద్దని తీర్పు ఉంది. 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ డొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. అలాగే బిజెపి నయవంతచక రాజకీయాలను ఎండగట్టాల్సి ఉందన్నారు.

## జిల్లాలో అక్టోబర్ 12న పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం





**వరంగల్ జై భీమ్ న్యూస్**


జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు అధ్యక్షతన సబ్ నేషనల్ పోలియో వ్యాక్సినేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. సాంబశివరావు మాట్లాడుతూ ం వచ్చే ఆదివారం, అక్టోబర్ 12, 2025న, అప్పుడే పుట్టిన శిశువుల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప వ్యాక్సినేషన్ సెంటర్‌కు తీసుకువచ్చి వ్యాక్సిన్ ఇప్పించాలని ఆయన కోరారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. ప్రకాష్ మాట్లాడుతూ ం వరంగల్ పట్టణంలో ఉన్న సికెఎం, ఎంజీఎం, చింతల్, దేశాయిపేట, పోర్ట్ వరంగల్, కీర్తినగర్, రంగషాయిపేట, ఎస్ఆర్ఆర్ తోట, కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న 20,121 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు, మొత్తం 101 వ్యాక్సినేషన్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. అలాగే బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్, ట్రాన్సిట్ పాయింట్లు వంటి ప్రదేశాలలో 7 మొబైల్ టీంలు కూడా సేవలు అందించనున్నాయని వివరించారు. ప్రతి వ్యాక్సినేషన్ సెంటర్‌లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, ట్రాన్సిట్ పాయింట్లలో 24 గంటలపాటు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తినా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. ప్రకాష్, ప్రోగ్రాం అధికారి డా. విజయకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ద

## యువత మానసిక ఆరోగ్యంపై సోషల్ మీడియా ప్రభావం " అంశంపై వ్యాస రచన పోటీ



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

కమీషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి ఆదేశానుసారం పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో లిటరరీ క్లబ్, ఎన్.ఎస్.ఎస్, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో "యువత మానసిక ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల ప్రభావం " అనే అంశంపై ఈ రోజున విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుహాసిని మాట్లాడుతూ, యువత మానసిక ఆరోగ్యంపై సోషల్ మీడియా అధిక ఆందోళన, నిరాశ, నిద్రలేమి వంటి ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుందని, దీనిని కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరచుకోవడం, వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగించుకోవాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో విజేతలైన వారికి ప్రథమ బహుమతి రూ. 5000/-, ద్వితీయ బహుమతి రూ. 2000/-, తృతీయ బహుమతి 1000/- రూపాయలు మరియు పుస్తకాలు అందజేయబడతాయి. ఈ కార్యక్రమంలో లిటరరీ క్లబ్ కోఆర్డినేటర్ రామా రత్నమాల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. వి. మమత, ఈ. కవిత, హెల్త్ క్లబ్ కో ఆర్డినేటర్ డా. సుభాషిణి, డా. పి. అరుణ, కె. రాజేశ్వరి, సామ్యూల్ ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈ నెల 12న చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమం







**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులందరికి తల్లిదండ్రులు ఈ నెల 12వ తేదీన(ఆదివారం)పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి పోలియో నిర్మూలనకు సహకరించాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత విభాగాల , ప్రోగ్రాం అధికారులతో పల్స్ పోలియో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో వై. వి. గణేష్ మాట్లాడుతూ దేశంలో గత 14 సంవత్సరముల నుండి పోలియో కేసులు నమోదు కానప్పటికీ కొన్ని పక్కనున్న దేశాలలో కేసులు నమోదవుతున్న కారణంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా దేశంలోని 269 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా మన రాష్ట్రంలో హనుమకొండ జిల్లాతో పాటు ఐదు జిల్లాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందువలన ఈ నెల 12వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనుబంధ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. గతంలో నిర్వహించిన మాదిరిగానే మున్సిపల్ కార్పొరేషన్ , మహిళ శిశు సంక్షేమ శాఖకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది , ఉపాధ్యాయులు,మహిళా సమాఖ్య గ్రూపులకు చెందిన వారు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేయాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం గురించి వివిధ మాధ్యమంలో ద్వారా ప్రజలకు తెలియజేయాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య మాట్లాడుతూ ఈ నెల 12న బూతుల వద్ద మిస్ అయిన పిల్లల కోసం 13, 14, 15 వ తేదీల్లో బృందాలు ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తారని ఆయన చెప్పారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల (84301 )మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు (472 )పోలియో చుక్కల కేంద్రాలను (17 )ట్రాన్సిట్ పాయింట్లు అలాగే మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పల్స్ పోలియో బూతులలో పని చేస్తాయన్నారు. అదే రోజున హైరిస్క్ ఏరియాలలో పిల్లలకు మొబైల్ బృందాలు పోలియో విధులు నిర్వహిస్తాయి.ఇటుక బట్టీల ప్రాంతాలు, స్లమ్ ఏరియాలు,తాత్కాలిక వసతి ఏర్పాటు చేసుకున్న ప్రాంతాలు పనిచేసే ప్రాంతాలు, మై గ్రేటెడ్ లేబర్ నివసించే ప్రాంతాలలో ఐదేళ్ల చిన్నారులను గుర్తించి టీకాలు వేయుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.అలాగే బస్టాండ్ లో, రైల్వే స్టేషన్ లో ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ,స్వచ్ఛంద సంస్థలు,, మహిళా సమాఖ్య సభ్యులు, మున్సిపల్ ,పంచాయతీ సిబ్బందిపాల్గొనాలని డా. అప్పయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి ,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్,మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, అడిషనల్ డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్. టి మదన్మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జ్ఞానేశ్వర్లడాక్టర్ ఇక్త దార్ అహ్మద్ , ట్రై సిటీస్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, డి.ఎల్. పి. ఓ గంగాభవాని, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, 108 ప్రోగ్రామ్ మేనేజర్ నసీరుద్దీన్, ఎం శ్రీనివాస్, వ్యాక్సిన్ విభాగం నుండి రమేష్ సునీల్ జయంతి ,శిరీష జ్యోతిపాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లేఆవుట్ కమిటీ సమావేశం







**జై భీమ్ న్యూస్ ( వరంగల్)**

వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఆవుట్ కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో ఒక లే అవుట్, వర్ధన్నపేట మునిసిపల్ పరిధిలో రెండు అనుమతుల కోసం ప్రతిపాదనలను కమిటీ నిబంధనల ననుసరించి పరిశీలించి, సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేసింది. ఈ సమావేశంలో జిడబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిటిసిపి జ్యోతి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రాజేందర్, జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్లు సమ్మయ్య, భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ పథకం గడువు పొడిగింపులో ఫలించిన ఎంపీ డా. కడియం కావ్య కృషి

**మరోసారి గడువు పొడిగించాలంటూ జులై 31వ తేదిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రాన్ని కోరిన ఎంపీ**

**పనులు పూర్తిచేయడానికి కొత్తగా డిసెంబర్ 31, 2025 వరకు సమయం ఇచ్చిన కేంద్రం**

**గతంలో సీ.ఎం రేవంత్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడంతో మార్చి 2025 వరకు గడువు పొడిగింపు పొందిన స్మార్ట్ సిటీ పథకం**

**అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడానికి మరోసారి గడువు కోరిన ఎం.పీ**

**ఎం.పీ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం**

**అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

స్మార్ట్ సిటీ పథకం కింద వరంగల్, హనుమకొండ నగరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు మరో అవకాశం లభించింది. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నిరంతర కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ పథకం గడువును డిసెంబర్ 31, 2025 వరకు పొడిగించింది. ఇప్పటికే పలు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, పబ్లిక్ సౌకర్యాల భవనాలు, సరస్సుల అభివృద్ధి వంటి పనులు తుదిదశకు చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ పనులు పూర్తికావడానికి మరికొంత సమయం అవసరమని ఎంపీ కడియం కావ్య జులై 31వ తేదిన పార్లమెంట్‌లో కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు వివరించారు. గతంలో కూడా సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి స్మార్ట్ సిటీ పనుల గడువును పొడిగించాలని కేంద్రాన్ని కోరిన ఎంపీ కడియం కావ్య ఆ విజ్ఞప్తి ఫలితంగా మార్చి 2025 వరకు గడువు లభించగా, తాజాగా మరోసారి ఎంపీ డా. కడియం కావ్య కృషితో డిసెంబర్ 2025 వరకు పొడిగింపును కేంద్రం మంజూరు చేసింది. ప్రస్తుతం పెద్ద వడ్డేపల్లి చెరువు సుందరీకరణ నిలిచిపోయింది. ఈ పనుల్లో గ్రీనరీ, లైటింగ్, ల్యాండ్ స్కేపింగ్, పాత్ వే, వాకింగ్ ట్రాక్, స్వాగత తోరణాల ఏర్పాటు ఉన్నాయి. హనుమకొండలోని పద్మాక్షిగుట్ట, ఎన్జీవోస్ కాలనీలలో సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ పనులు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ పనులు పూర్తి చేయాల్సి ఉంది. వరంగల్‌లోని పోతన రోడ్డు, పాపయ్యపేటలలో నిలిచిపోయిన స్టోర్మ్ వాటర్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ కీలకమైన ప్రాజెక్టులో సుమారు 12 కోట్ల విలువైన గ్రీనరీ పనులు, పోతన రోడ్డులో స్వాగత తోరణం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను చేపట్టాల్సి ఉందని ఎంపీ తెలిపారు. కరీమాబాద్ దసరా రోడ్డు, రంగశాయిపేట-ఉర్సు, కరీమాబాద్‌లలో స్మార్ట్ రోడ్ల కింద పాత్ వేలు, లైటింగ్, గ్రీనరీ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షలు నిర్వహించి వేగవంతం చేయాలని ఎంపీ డా కడియం కావ్య సూచించారు.



## గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పుడు ఆరోపణలు సరికాదు: రాకొండ మాజీ సర్పంచ్




**జై భీమ్ న్యూస్ వికారాబాద్ జిల్లా:**

వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ పైన రెండు రోజుల క్రితం ఎంపీడీవో చేసిన ఆరోపణలపై, అధికార పార్టీకి మద్దతు చేస్తున్నాడని చేసిన ఆరోపణలు తప్పుడుగా చేశాడని శుక్రవారం ఎంపీడీవోకు రాకొండ మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య గ్రామ ప్రజలు కలిసి ఎంపీడివోకు మెమోరాండం అందించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నిధుల నుంచి డబ్బును డ్రా చేసి ఇవ్వనందున కార్యదర్శి పైన తప్పుడు నింద చేసినందుకు, ఇంతకుముందు గ్రామపంచాయతీకి ప్రభుత్వం నుంచి ఎంత నిధులు వచ్చాయి, నిధులను ఏ పనికి వాడుకున్నారు, ఏ పనికి ఎంత వాడుకున్నారు, ఒక ఎంబి ఒక పనికి మాత్రమే వర్తిస్తుంది, కానీ కార్యదర్శి పైన తప్పుడు నింద వేసి డబ్బు ఇవ్వనందుకు కార్యదర్శిని బెదిరింపులకు గురి చేశారని మండిపడ్డారు. గ్రామపంచాయతీ నిధులను దుర్వినియోగం కాకుండా ఎంపీడీవోకు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఎంపీడీవోకు మాజీ సర్పంచ్ చపల వెంకటయ్య మెమోరడం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య, చాపల లక్ష్మయ్య, మాజీ ఉప కొత్త జంగయ్య,చాపల శ్రీనివాస్ కొత్త చంద్రయ్య,బండి వెంకటయ్య, కొత్త అంజిలయ్య, బండి శ్రీనివాస్, మజ్జిగ మహేష్, కావలి లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా





**జై భీమ్ న్యూస్ ( వరంగల్ )**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి యార్డ్ లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, పత్తి రైతులతో సంభాషించారు. మొక్కజొన్న నాణ్యతను, పత్తి రైతుల లాట్ ధరలను పరిశీలించారు. ఊహించని వర్షాల కారణంగా పత్తి పంట నాణ్యత దెబ్బతిందని, ఈ సమస్య కారణంగా తేమ శాతం 12% నుండి 20% కి పెరిగిందని, పత్తి రైతులు ఎం.ఎస్.పి సేకరణను ప్రారంభించాలని కలెక్టర్ ను కోరారు. మార్కెట్ యార్డ్‌లో సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సి.సి.ఐ కార్యకలాపాలు, ఎం.ఎస్.పి వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. హెల్ప్ డెస్క్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురావడానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చలువ పందిళ్ళు వంటి తాత్కాలిక షెడ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సెక్రటరీ జి ఆర్ -2, యార్డ్ సిబ్బంది, చాంబర్ ఆఫ్ కామర్స్, పరిశ్రమ సభ్యులు హాజరయ్యారు.

## ఎనిమిదేళ్ల చిన్నారిపై యువకుడి అత్యాచారం

**హైదరాబాద్,అక్టోబర్ 10(హన్మకొండ):**

హైదరాబాద్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. గంజాయి మత్తులో ఓ దుండగుడు 8 ఏళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దంపతులు హైదరాబాద్ ?సైదాబాద్ పరిధిలోని సింగరేణి కాలనీలో కూతురు(8), కుమారుడు(7) లతో నివసిస్తూ, కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. దంపతులిద్దరు కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఇద్దరు చిన్నారులను ఇంటికి పిలిచాడు ఓ యువకుడు. సోదరుడి ముందే బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాలిక అనారోగ్యానికి గురవ్వగా, తల్లిదండ్రులు చిన్నారి తమ్ముడిని నిలదీశారు. దీంతో ఆ బాలుడు జరిగిన విషయాన్ని చెప్పాడు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహాయంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన శిక్షణ డిప్యూటీ కలెక్టర్..

ఇటీవల నూతనంగా డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపిక



**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 ద్వారా డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన శృతి హర్షిత శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారదను కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. శృతి హర్షిత వరంగల్ జిల్లా లో డిప్యూటీ కలెక్టర్ గా శిక్షణ పొందనున్నారు.

# సమాచార హక్కు చట్టం పైన పూర్తి

అవగాహన కలిగి ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి







**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ సంధ్యారాణి సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా అధికారులకు నిర్వహించిన శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5 వ తేదీ నుండి మొదలైన సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు అధికారులు సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించాలని అధికారులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అప్పిలేట్ అథారిటీ, పి.ఐ.ఓ.లు, ఎ.పి.ఐ.ఓ.లు, ట్రైనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ఐలోని మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం హుండీ లెక్కించారు. 69 రోజులకు గాను హుండీల్లో 4,37,108, ఆర్జిత సేవల టికెట్ల ద్వారా 16,33,533 లు రాగా మొత్తం 20,70,641ల నగదు సమకూరినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ తెలిపారు. హుండీల్లో లభ్యమైన వెండి,బంగారాన్ని యధావిధిగా హుండీలోనే వేసి సీల్ వేసినట్లు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్, చైర్మన్ కమ్మగోని ప్రభాకర్, ధర్మకర్తలు ఆనందం, కీమా, కుమారస్వామి, నర్సింహ రెడ్డి, మహేందర్ ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పి.రమేష్,మం.రాజు,జి.పరమేశ్వరి, అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవాసమితి, మహబూబాబాద్ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ 420 హామీల్లానే ఈ 42 శాతం బి.సి రిజర్వేషన్ల డ్రామా





**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాంనగర్ తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఈ లిల్లీపుట్ ముఖ్యమంత్రికి పాలన తెలియదు. అసలు అవగాహన లేదు.. మంత్రులు కూడా అట్లానే ఉన్నారు. కోర్టును గౌరవించకుండా పొద్దుగాల నామినేషన్లు తీసుకొని సాయంత్రం నవ్వుల పాలయ్యే పరిస్థితి ఈ ప్రభుత్వానిది. మీ తుపాకి రాముని కథలు ప్రజలకు అర్ధం అయినాయి. పొద్దుగాల లేస్తే కే.సీ.ఆర్.ను తిట్టుడు, దేవుళ్ళ మీద ఒట్టు పెట్టుడు తప్పా ఈ లిల్లీఫుట్ ముఖ్యమంత్రికి ఏం తెలియదు. ఈ బ్రోకర్ మాటలు గతంలో ప్రజలు నమ్మారు కాని కోర్టులు నమ్మలేదు కాబట్టే హైకోర్టు గూబ గూయ్యిమనిపించింది. రాష్ట్రంలో కనీసం ఇద్దరు మంత్రులు కలిసి తిరిగే పరిస్థితి లేదు. ఎవరి కుర్చీ ఎవరు లాక్కుంటారనే భయంతో ఉన్నారు. ఏ ఒక్క మంత్రి కూడా నియోజకవర్గంలో తిరగడం లేదు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక కొత్త డ్రామాకి తెరలేపిన కాంగ్రెస్ స్థానిక ఎన్నికలు నిర్వహించలేకనే ఏదో కోర్టు ఆపింది మేము బిసిల కోసం అన్ని చేశాం అని చెప్పుకోవాలని కాంగ్రెస్ కుట్ర పన్నింది. 55 ఏండ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉండి బి.సిల గురించి ఎందుకు పట్టించుకోలేదు ? తూతూ మంత్రంగా జివో ఇచ్చి ఎన్నికలు నిర్వహించలేకనే ఇదంతా డ్రామా. నిజంగా బిసిల పట్ల ప్రేమ ఉంటే రిజర్వేషన్లపై కేంద్రంతో కొట్లాడండి. దానికి మేమంతా కలిసి వస్తాం. అయినా ఈ రేవంత్‌రెడ్డికి బి.సిల పట్ల ప్రేమ ఉంటే నిలవదు అని తెలిసిన కూడా జివో ఇచ్చేవాడా ? ఈ ప్రభుత్వం 22 నెలలు అయింది అధికారంలోకి వచ్చి బిసిలకి ఏం చేసింది ? బిసి బంధు బందు పెట్టింది, చేప పిల్లల పంపిణీ బందు పెట్టింది, నాయి బ్రాహ్మణ, రజకుల ఉచిత విద్యుత్ బకాయిలు పెండిరగ్‌లో పెట్టింది. గొల్లకురుమలకు గొర్రెలు బందు పెట్టి ఇంకా ఏదో బిసిల మీద ప్రేమ ఉన్నట్లు నటిస్తుంది. ఆనాడు ఈ రేవంత్‌రెడ్డి ఏమన్నారు. అసలు రాష్ట్రాలకి రిజర్వేషన్ల అధికారం ఇవ్వడం నేరం అడుగితే జైల్లో పెట్టాలన్న ఈ రేవంత్‌రెడ్డిని మరి ఇప్పుడు ఏ జైల్లో పెట్టాలి. 42 శాతం బిల్లు గవర్నర్ ఆమోదం పొందకుండా ఎన్నికలకు పోవటమే ఒక తెలివి తక్కువ పని ఈ రిజర్వేషన్ ప్రక్రియ సరిగా అమలుకాకనే బిహర్ లో ఎన్నికలు ఆగిపోయాయి, మహరాష్ట్రలో ఎన్నికలు జరిగినా 18 రోజుల్లో ఎన్నికలు రద్దు అయ్యాయి. ఈ మాత్రం సోయి ప్రభుత్వానికి లేదా ? అయినా కూడా ఈ రిజర్వేషన్ చట్టం ఆమోదం పొందకుండా ఎన్నికలు నిర్వహించి, మళ్లీ ఆ ఎన్నికలు రద్దు అయితే నష్టపోయేది బి.సి బిడ్డలు కాదా ? అంటే బిసిలను ఆర్థికంగా నష్టపరచడమే మీ ప్రభుత్వ ధ్యేయమా ? ఈ కాంగ్రెస్ అసమర్ధ పాలన వల్ల గ్రామాలు అన్ని వెనకబడి పోతున్నాయి. 22 నెలల పాలనలో గ్రామ పంచాయితీలకు ఈ ప్రభుత్వం ఒరగ బెట్టింది ఏం లేదు. ఆనాడు కే.సీ.ఆర్ గ్రామాలు బాగుపడతేనే రాష్ట్రం బాగుంటుందని గ్రామ పంచాయితీలకు అధిక నిధుల ఇచ్చి అభివృద్ధి చేస్తే.. ఈ ప్రభుత్వం ఆ గ్రామాల అభివృద్ధికి అడ్డుగా నిలిచి గ్రామాలు అధ్వాన్న స్థితిలోకి వచ్చాయి. ఆనాడు అసెంబ్లీలోనే కే.టి.ఆర్ ఈ 42 శాతం బిల్లుపై ఎలా ముందుకు వెళ్తారు అని అడిగితే సమాధానం చెప్పలేక. ఇన్ని రోజులు కాలయాపన చేసి మేము బిసిల కోసం అన్ని చేసాం. కోర్టు ఆపింది అని చెప్పుకోవడానికి సిగ్గు అనిపిస్తలేదా? ఈ జి.వో నిలబడదు అని ఈ ప్రభుత్వానికి కూడా తెలుసు కానీ బిసిలను మభ్యపెట్టడానికే ఈ పనికి మాలిన పనులు చేసింది. అభివృద్ధి చేతగాక ఈ ప్రభుత్వం అమ్మకాలకు తెరలేపి ఆర్టీసీని సైతం ప్రైవేటీకరణ చేసే కుట్ర జరుగుతుంది.మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి 13 వందల 50 కోట్ల అప్పు చేసి ఆ అప్పును బస్సు చార్జీలు పెంచి ఆ కుటుంబంలోని మగవారిపై రుద్దుతున్నారు. గతంలో కే.సీ.ఆర్ 2 వేల కోట్లు ఆర్టీసీ బకాయిలు చెల్లించి అప్పుల్లో ఉన్నా ఆర్టీసిని అభివృద్ధిలో నడిపిస్తే ఈ దుర్మార్గ ప్రభుత్వం ఆర్టీసీని అమ్మేయాలని కుట్ర చేస్తుంది.ఈ ప్రభుత్వం పట్ల ప్రజలు కోపంగా ఉన్నారు. ఇంకా ఇలాంటి పిచ్చి పనులు చేసి వారి సహనాన్ని పరిక్షీస్తే ఉరికించి కొడతారు. తస్మాత్ జాగ్రత్త. ముందు 42 శాతంపై చట్టల తీసుకురండి. దీనికి మేమంతా కలిసి వస్తాం.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య , మాజీ ఎమ్మెల్యేలు ఒడిదల సతీష్ కుమార్ ,శంకర్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గం, వర్ధన్నపేట నియోజకవర్గం లోని బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.





# హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

మొదటి పేజీ తరువాయి

వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనిభట్టి విక్రమార్క తెలిపారు.

# కొట్లాడడమే జాగృతి లక్ష్యం

ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం

జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు

**హైదరాబాద్,అక్టోబర్ 10(హన్మకొండ):**

జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పోరాటాలు జాగృతి రక్తంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ.2,500 నెలకు ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అది కూడా ఆగిపోయిందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. అడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ గద్దెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకు రాలేనందుకు కు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదామని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.






# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

**5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు**

**భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా**

**హైదరాబాద్,అక్టోబర్10(హన్మకొండ):**

హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది.

# దీపావళికి బాణాసంచా కాల్చనివ్వండి

**సుప్రీంను అభ్యర్థించిన రాష్ట్రాలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 10(హన్మకొండ):**

దిల్లీ ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలోనే ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం గత ఏప్రిల్ 3న తీర్పునిచ్చింది. ఈ విషయంపై పలు రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి కోసం పిల్లలు ఎదురుచూస్తారని.. పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండగ చేసుకోవడానికి అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరాయి. దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 వరకు రెండు గంటలపాటు పర్యావరణ హితమైన బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని ఎన్సీఆర్ రాష్ట్రాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు. కొన్ని షరతుల కింద రాష్ట్రాల్లో బాణసంచా వాడకాన్ని అనుమతించవచ్చని, జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణహిత బాణసంచా మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని తుషార్ మెహతా పేర్కొన్నారు. అత్యధిక పేలుడు స్వభావమున్న టపాసులు తయారు చేయకుండా రాష్ట్రాలు, దిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటాయని ధర్మాసనానికి తెలియజేశారు. అదే విధంగా వ్యాపారులు అనుమతి పొందిన క్రాకర్లను మాత్రమే విక్రయించాలని.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ మొదలైన ఏ ఇతర ఇ-కామర్స్ వెబ్‌సైట్లు కూడా బాణసంచాను ఆన్‌లైన్‌లో విక్రయించవద్దని సూచించారు. ఈ విషయంపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.

# ఫిలిప్పీన్స్‌లో భారీ భూప్రకంపనలు

**సునామీ హెచ్చరికలను జారీ**

**న్యూఢిల్లీ,అక్టోబర్10(హన్మకొండ):**

ఫిలిప్పీన్స్‌లో భారీ భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భూ ప్రకంపనల తీవ్రత రిక్టార్ స్కేలుపై 7.4 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. శుక్రవారం ఉదయం ఫిలిప్పీన్స్ దేశంలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు వచ్చాయి. మిండనావోలోని కోస్టల్ ఏరియాలోనూ వరసగా భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వాటి తీవ్రత రిక్టార్ స్కేలుపై 2.6 మాగ్నిట్యూడ్, 4.9 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. భూప్రకంపనలకు ముందు 'ది పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్' ఫిలిప్పీన్స్‌కు సునామీ హెచ్చరికలను జారీ చేసింది. 10 అడుగుల మేర అలలు ఎగసిపడే అవకాశం ఉందని తెలిపింది. అయితే, భూప్రకంపనలు రావటంతో సునామీ హెచ్చరికలను ఎత్తివేసింది. ప్రస్తుతం భూప్రకంపనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ వీడియోలో.. భూప్రకంనల కారణంగా రోడ్డుపై ఉన్న వాహనాలు, స్థంభాలపై ఉన్న తీగలు వేగంగా ఊగుతూ ఉన్నాయి. జనం వాహనాలు ముందుకు పోనివ్వకుండా రోడ్డుపైనే నిలిపేశారు. ఫిలిప్పీన్స్‌లో భూప్రకంపనల కారణంగా ఇండోనేషియాలోని తలౌద్ ఐలాండ్స్, నార్త్ సులవేసిలలో మైనర్ సునామీలు వచ్చాయి. మైనార్ సునామీల కారణంగా అలలు 3.5 సెంటీ మీటర్ల నుంచి 17 సెంటీ మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. ఈ విషయాలను ఇండోనేషియా ఎర్త్‌క్వాక్ అండ్ సునామీ సెంటర్ అధికారికంగా వెల్లడించింది.

## త్రిష పెళ్లిపై మరోమారు ర్యూమర్స్

**చెన్నై,అక్టోబర్ 10(హన్మకొండ):**

చిత్ర పరిశ్రమలో వివాహం కాని హీరోయిన్‌ల జాబితాలో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో మరోసారి ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. చండీగఢ్‌కు చెందిన వ్యాపారవేత్తను పెళ్లి చేసుకోబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో త్రిష కాస్త ఘాటుగానే స్పందిస్తూ.. ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్ట్ పెట్టారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. దీంతో ఆమె పెళ్లి చేసుకోవట్లేదని చెప్పకనే చెప్పారు. 2015లో త్రిషకు వ్యాపారవేత్త వరుణ్ మణియన్‌తో నిశ్చితార్థం జరిగింది. అయితే, అది పెళ్లివరకూ వెళ్లలేదు.

# మరియా కొరీనాను వరించిన నోబెల్ శాంతి





**ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంతో పురస్కారం**

**అమెరికా అధ్క్షుడు ట్రంప్ శాంతి ఆశలు గల్లంతు**

**స్వీడన్,అక్టోబర్10(హన్మకొండ) :**

ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2025 మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది.

ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోను వరించింది. ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటానికి గాను ఆమెను ఈ బహుమతికి ఎంపిక చేశారు.

నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా ఎంపిక కావడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ బహుమతిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ట్రంప్ అధ్యక్ష పీఠంపై ఎక్కిన నాటి నుంచి తహతహలాడిపోతున్నారు. ఆ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పీవోకేతోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేపట్టింది. కొన్ని గంటల తర్వాత ఈ దాడులు ఆగిపోయాయి. దీంతో ఈ దాడులు తన ఆదేశాలకు అనుగుణంగానే ఆగిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ వేదికల మీద నుంచి పలు సందర్భాల్లో ప్రపంచానికి చాటే ప్రయత్నాన్ని చేశారు. కానీ ట్రంప్ చేసిన ఈ తరహా వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తొసిపుచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా-హమాస్ యుద్ధవిరమణకు ఒత్తిడి తెచ్చారు. అయినా ఆశలు దక్కలేదు.

## నోబెల్ శాంతి పురస్కార ఎంపికలో లోపాలు

**రాజకీయ వివక్ష చూపారని వైట్‌హౌజ్ విమర్శలు**

**వాషింగ్టన్,అక్టోబర్ 10(హన్మకొండ):**

నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల నెరవేరలేదు. ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారానికి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనాను ఎంపిక చేసినట్లు శుక్రవారం అకాడమీ ప్రకటించింది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం స్పందించింది. ఈ పురస్కార విజేత ఎంపికలో రాజకీయ వివక్ష చూపించారని విమర్శించింది. తాజా పరిణామాలపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చుయెంగ్ మాట్లాడారు. 'నోబెల్ కమిటీ మరోసారి శాంతి స్థాపన కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యమిచ్చింది. ప్రపంచ శాంతి కోసం నిజమైన నిబద్ధత చూపించిన వారిని పక్కనబెట్టి రాజకీయ వివక్షను ప్రదర్శించింది. అయినప్పటికీ అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలను ఆపేందుకు తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటారు. శాంతి ఒప్పందాల తో ప్రాణాలు నిలబెడుతారు. ఆయన మానవతావాది. తన సంకల్ప శక్తితో పర్వతాలను కదిలించే ఆయనలాంటి వ్యక్తి మరొకరు ఉండరని చుయెంగ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అటు ట్రంప్‌నకు మద్దతిచ్చే 'మాగా వాయిస్' కూడా తన ఎక్స్ ఖాతాలో దీనిపై స్పందించింది. నోబెల్ శాంతి బహుమతి ఓ జోక్‌గా మారింది. తెలివి ఉన్నవారు ఎవరైనా ట్రంప్‌నకే నోబెల్ రావాల్సిందని అనుకుంటారని విమర్శలు గుప్పించింది. ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కల ఈనాటిది కాదు. గతంలోనూ చాలా సార్లు ఆయన తన ఆకాంక్షను బయటపెట్టారు. అయిత, రెండోదఫా అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు నోబెల్ వచ్చి తీరాల్సిందే అన్న స్థాయిలో ప్రచారం చేసుకున్నారు. ఎన్నో యుద్ధాలను ఆపానని, ప్రపంచ శాంతిని కోరుకుంటున్న తనకు ఇచ్చి తీరాల్సిందేనంటూ బహిరంగ ప్రకటనలు ఇచ్చారు. తాను ఎన్ని మంచి పనులు చేసినా.. నోబెల్ మాత్రం ఇవ్వరంటూ ఓ సందర్భంలో అక్కసు కూడా వెళ్లగక్కారు. అయితే, ట్రంప్ మాటలను నోబెల్ అకాడమీ పరిగణనలోకి తీసుకోలేదు.

## నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 10(హన్మకొండ):**

ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతినిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అంకితం ఇస్తున్నట్లు వెనిజులా పోరాటయోధురాలు మరియా కొరీనా మచాడో ప్రకటించారు. ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ.. చివరకు వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోను ఈ పురస్కారం వరించింది. దీనిపై తాజాగా మచాడో తన సోషల్ మీడియా ఖాతాలో స్పందిస్తూ.. ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ పురస్కారాన్ని వెనెజువెలా ప్రజలతోపాటు తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తోన్న డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నానని చెప్పారు. వెనెజువెలా ప్రజలు పడుతున్న కష్టాలను గుర్తించడం మా పోరాటం ముగింపునకు ఊతమిస్తుంది. స్వేచ్ఛ పొందేందుకు దోహదపడుతుంది. విజయానికి దగ్గరలో ఉన్నాం. గతంలో లేనంతగా అధ్యక్షుడు ట్రంప్, అమెరికా, లాటిన్ అమెరికా ప్రజలపై ఆధారపడతాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు ప్రధాన మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్ణయాత్మక మద్దతు ఇస్తున్న అధ్యక్షుడు ట్రంప్‌నకు అంకితం చేస్తున్నా అని మరియా పేర్కొన్నారు. అంతకుముందు నార్వే నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టియన్ బ్రెగ్ హార్ప్‌క్వెన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శాంతి పురస్కారాన్ని ఇవ్వనున్న విషయాన్ని ఆమెకు ముందుగానే తెలియజేశారు. నాకు ఈ పురస్కారం రావడం నమ్మలేకపోతున్నా. మాటలు రావట్లేదు. వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు. మేము సాధించాల్సింది ఇంకా ఎంతో ఉంది. ఇందుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. తప్పకుండా విజయం సాధిస్తాం. ఇదో ఉద్యమం అని మీరు అర్థం చేసుకున్నారని భావిస్తున్నా. అయితే, ఇది నా ఒక్కరి గెలుపు కాదు. వ్యక్తిగతంగా నేను దీనికి అర్హురాలిని కాదని అనుకుంటున్నా. ఇది సమాజం మొత్తం సాధించిన విజయం. మా ప్రజలకు లభించిన అతిపెద్ద గుర్తింపు అని మరియా కొరీనా పేర్కొన్నారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మరియా కొరీనాకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో ఆమె ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. ఏడాది కాలంగా అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని పేర్కొంది.

# బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

**ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుందన్న ఈటెల**



**కరీంనగర్,అక్టోబర్10(హన్మకొండ):**

బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర్ఖంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.

# లిక్కర్ స్కామ్ కేసులో ఊరట

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ముందస్తు బెయిల్**

**న్యూఢిల్లీ,అక్టోబర్10(హన్మకొండ):**

ఏపీ పాలిటిక్స్ లో తీవ్ర దుమారం రేపిన లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎ 39గా ఉన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు. మోహిత్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ పై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో ఏపీ సర్కార్ కు నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. లిక్కర్ స్కాం కేసులో మోహిత్ రెడ్డిని ఎ39 గా ఉండగా.. ఎ38గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రస్తుతం విజయవాడ జైల్లో జ్యూడిష రిమాండ్ లో ఉన్నారు. 2025 జూన్ 18న చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. లిక్కర్ స్కాం ద్వారా వచ్చిన డబ్బులు మోహిత్ రెడ్డి ప్రభుత్వ వాహనాల ద్వారా తరలించారని సిట్ ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా.. లిక్కర్ స్కాంలో బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు మోహిత్ రెడ్డి. హైకోర్టులో మోహిత్ రెడ్డికి దక్కకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మోహిత్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఇవాళ విచారణ జరిపిన సుప్రీంకోర్టు మోహిత్ రెడ్డి వాదనలతో ఏకీభవించి ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem


# బాహుబలికి తొలుత నెగెటివ్ టాక్




### దిమ్మ తిరిగినంత పనైందన్న రాజమౌళి

బాహుబలి విడుదలయిన వెంటనే బ్యాడ్ టాక్ రావడంతో రాజమౌళి ఆధపడ్డారు. దీన్ని ఎలా తట్టుకోవాలన్న ఆలోచనలో పడిపోయారు. అయితే క్రమంగా పాజిటివ్ టాక్ రావడంతో పాటు చిత్రం భారీ హిట్ కొట్టింది. ఎస్.ఎస్.రాజమౌళి వలం పేరు మాత్రమే కాదు.. ఇదొక బ్రాండ్. ఆయన మేకింగ్, టేకింగ్‌తో భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తం చేశారు. ఇన్నేళ్ల సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఆయన అపజయం అంటూ చూడలేదు. కానీ, తాను తీసిన ఓ సినిమా విడుదల సందర్భంగా వచ్చిన టాక్ విని నిరాశకు గురయ్యారట. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని జక్కన్నే స్వయంగా పంచుకున్నారు. బాహుబలి: ది బిగినింగ్' విడుదలైన రోజున వచ్చిన టాక్ విని చాలా నిరాశకు గురయ్యా. అది తొలి పాన్ ఇండియా ఫిల్మ్. తెలుగుతో సహా దక్షిణాది భాషలతో పాటు, ఉత్తరాదిలోనూ విడుదల చేశాం. అమెరికా, యూఏఈ సహా ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో తీసుకొచ్చాం. ఈ మూవీకి సంబంధించి మాకు ప్రధాన ఆదాయ వనరు తెలుగు రాష్ట్రాలే. ఇక్కడినుంచే ఎక్కువ కలెక్షన్లు వస్తాయని అనుకున్నాం. అమెరికా సహా ఇతర దేశాల్లో మూవీ బాగుందని టాక్ వినిపించింది. కానీ, తెలుగులో షో పడగానే నెగెటివ్ టాక్ బయటకు వచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద ఫ్లాప్ మూవీ అని ప్రచారం జరిగింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డా. ఎందుకంటే నన్ను నమ్మి నా నిర్మాతలు ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ నాతో మూడేళ్ల పాటు ప్రయాణం ప్రయాణం చేయడమే కాదు, 'బాహుబలి'పై ఎంతో ఖర్చు చేశారు. వారిని ఎలా బయటకు తీసుకురావాలో నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నెమ్మదిగా పాజిటివ్ టాక్ మొదలై, 'బాహుబలి2'పై అంచనాలను పెంచింది అని రాజమౌళి చెప్పుకొచ్చారు. తాను నిత్య విద్యార్థినని ఎప్పుడూ ఏదోఒకటి నేర్చుకుంటూనే ఉంటానని ఆ సందర్భంగా పంచుకున్నారు. హాలీవుడ్ మేకర్స్ ప్రణాళిక, నిర్వహణ, పని ప్రదేశం, పని సమయం ఇవన్నీ తనకెంతో ఇష్టమని తెలిపారు. తన జీవితంలో ముగ్గురు వ్యక్తులు ఎప్పుడూ స్ఫూర్తి నింపుతారని అన్నారు. ' ప్రస్తుతం మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు 'బాహుబలి' చిత్రాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

# వర్కింగ్ అవర్స్ కారణంగా భారీ ప్రాజెక్ట్‌లకు దూరం




### దీపికపై ఆరోపణల నేపథ్యంలో సంచలన కామెంట్స్

కల్కి 2 నుంచి ఔట్ అయ్యాక దీపికా పడుకొణె ఏదో విషయంలో ఈ మధ్య వార్తల్లో ఉంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అగ్ర కథానాయిక దీపికా పదుకొణె అన్నారు. వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె భారీ ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలిగారని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై ఎట్టకేలకు తాజాగా ఆమె స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని అంగీకరించను. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది సూపర్‌స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నోఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ, ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పుదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలామంది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు.. వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరని తెలిపారు. న్యాయంగా పోరాటం చేస్తున్న కారణంగా మీరు ఇబ్బందిపడ్డారా అని అడిగిన ప్రశ్నకు దీపిక స్పందించారు. నేను దీన్ని చాలాసార్లు ఎదుర్కొన్నాను. ఇది కొత్తేం కాదు. దీన్ని ఎలా వెల్లడించాలో కూడా నాకు తెలియడం లేదు. ఎన్నో పోరాటాలను నిశ్శబ్దంగా ఎదుర్కొన్నాను. కానీ, కొన్ని కారణాల వల్ల అవి బహిరంగంగా మారతాయి. నేనెప్పుడూ దేనిపైనా స్పందించను. నిశ్శబ్దంగా యుద్ధాలను చేయడం మాత్రమే నాకు తెలుసు. అలా చేస్తేనే అది గౌరవంగా, హుందాగా ఉంటుంది' అని దీపిక సమాధానమిచ్చారు.

# ఓటిటిలోకి కిష్కింధపురి

### బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి'



కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందింది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జీ5 వేదికగా అక్టోబర్ 17 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దీని ఓటీటీపై కొన్ని రోజులుగా ఎన్నో తేదీలు సోషల్ మీడియాలో షేర్ అయ్యాయి. ఇప్పుడు జీ5 ఈ తేదీని అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 17 సాయంత్రం 6 నుంచి ఈ సినిమా ఓటీటీలోకి అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. అలాగే అక్టోబర్ 19 సాయంత్రం జీ టీవీలో దీన్ని ప్రదర్శించనున్నట్లు తెలిపింది. రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునేవాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. సువర్ణమాయలోకి అడుగుపెట్టిన 11 మందిలో ఎవరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. మరి ఆ చిన్నారిని రక్షించాడా? మిగిలినవాళ్ల పరిస్థితి ఏమిటి? అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లిన వాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ.

# రాజాసాబ్‌లో మాస్ లుక్‌లో ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించే సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న సంగతి తెలిసిందే. కల్కి సూపర్ హిట్ తర్వాత చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు మన డార్లింగ్. కాగా ఈ మూవీ లిస్ట్ లో రాజసాబ్ మూవీ పై భారీ అంచనాలు ఉన్నాయి. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త లుక్ లో కనిపించనున్నారు. ఇప్పటికే చిత్ర బృందం కొన్ని పోస్టర్లు, గ్లింప్స్ విడుదల చేసి ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ప్రభాస్ కి సంబంధించిన ఓ కొత్త వీడియో ట్రెండింగ్ అవుతుంది. ఇందులో ప్రభాస్ మాస్ లుక్ లో తలపాగ.. రంగు రంగుల డ్రెస్సింగ్ తో స్టెప్ లేస్తు కనిపించారు. ప్రజంట్ ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది

